గురువారం 10 అక్టోబరు 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/




విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396


అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





రోడ్లపై చెత్త వేస్తే సైరన్ మోగుతుంది!.. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా కొత్త టెక్నాలజీ అమలు! 2లో



అందాన్ని పొగిడిన ట్యాక్సీ డ్రైవర్.. భర్త, పిల్లలను వదిలేసి లండన్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన తిక్కలక్క..! 3లో



హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నాం : రాహుల్ గాంధీ 3లో



"దళితుల్లో అసత్యాలని వ్యాప్తి చేస్తోంది".. కాంగ్రెస్‌పై పీఎం మోదీ ఫైర్.. 3లో

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో రెండుసార్లు కోరి



# కొరివి దెయ్యాన్ని తెచ్చుకున్నాం

- సాధించిన తెలంగాణలో ఉద్యోగాలు వస్తాయని ఆశతో ఉన్నారు
- తండ్రీకొడుకుల కొలువులు ఊడగొడ్తే.. మీకు కొలువులు వస్తున్నాయి
- మా ప్రభుత్వ వచ్చాక విద్యాశాఖలో కీలక నిర్ణయాలు తీసుకున్నాం
- ఏదో రకంగా నోటిఫికేషన్లు అడ్డుకోవాలని కుట్రలు చేశారు : సీఎం రేవంత్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9: తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో.. ఇటీవల టీచర్లుగా ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో పాటు పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి అపాయింట్‌మెంట్ లెటర్స్ అందచేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మిమ్మల్ని చూస్తోంటే దసరా పండగ మూడు రోజుల ముందే వచ్చినట్లుందన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు గత పదేళ్లు కోరి కొరివిదెయ్యాన్ని తెచ్చుకున్నారని, ఆ కొరివి దెయ్యాన్ని రెండుసార్లు ముఖ్యమంత్రిని చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదన్నారు. తెలంగాణ వచ్చిన వెంటనే ఇవ్వాల్సిన డీఎస్సీ నోటిఫికేషన్ మూడేళ్లు ఆలస్యంగా 2017లో ఇచ్చారని, నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్ల తరువాత 2019 నియామకాలు జరిపారన్నారు. తండ్రీ కొడుకుల ఉద్యోగాలు ఊడగొడితేనే మీకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడు మాట ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం ఇవాళ ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మేం అధికారంలోకి వచ్చిన 90రోజుల్లోనే 30 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన 65 రోజుల్లోనే 10,006 ఉపాధ్యాయ నియామకపత్రాలు అందిస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. అంతేకాకుండా..'తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర కీలకం. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యాశాఖలో కీలక నిర్ణయాలు తీసుకున్నాం. రాష్ట్రంలో 34వేల మంది టీచర్ల బదిలీలతో పాటు 21వేల మంది టీచర్లకు పదోన్నతులు అందించాం.. కొన్ని కొరివి దెయ్యాలు మీకు ఉద్యోగాలు రాకుండా ప్రయత్నం చేశాయి.. మీ కుటుంబాల్లో సంతోషాన్ని చూసేందుకు అన్నింటినీ ఎదుర్కొని మీకు నియామకపత్రాలను అందజేస్తున్నాం. మీ సంతోషం చూసి కొంతమంది కండ్లల్లో కారం కొట్టుకుంటున్నారు.. గత పదేళ్లలో కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇచ్చుకున్న కేసీఆర్ .. పేదోళ్ల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలన్న ఆలోచన ఎందుకు చేయలేదు?.. వాళ్లు సలహాలు ఇవ్వరు%% కానీ మేం చేస్తుంటే కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు.. ఇవాల్టి కార్యక్రమం జరగొద్దని కుట్రలు చేసింద్రు.. పదేళ్లు ఏలిన వారు పది నెలల మా ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నారు.. ఆ అవకాశం తెలంగాణ ప్రజలు వారికి ఇవ్వరు.. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను ఉన్నతంగా తీర్చి దిద్దాల్సిన బాధ్యత మీపై ఉంది.. మీరే తెలంగాణ భవిష్యత్ నిర్మాతలు..

## ఆ తర్వాతే జాబ్ నోటిఫికేషన్లు..
### సీఎం రేవంత్ కీలక ప్రకటన



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9:సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా ఎస్సీ కులాల వర్గీకరణ అమలుకు ఏకసభ్య కమిషన్ నియామకం వెంటనే చేపట్టడంతో పాటు 60 రోజుల్లోనే కమిషన్ నివేదిక సమర్పించేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించినంతరం దానికి అనుగుణంగా రాష్ట్రంలో నూతన నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు, బీసీ సామాజిక, ఆర్థిక కుల సర్వేపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణపై తమకు అందిన వినతులు, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో వర్గీకరణ అమలవుతున్న తీరు, హర్యానాలో తీసుకుంటున్న చర్యలను ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన మంత్రివర్గ ఉప సంఘంలోని సభ్యులైన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్ సమావేశంలో వివరించారు. ఎటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఎదురవకుండా హైకోర్టు మాజీ న్యాయమూర్తితో కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆ కమిషన్ 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని గడువు నిర్దేశించారు. ఎస్సీ జనాభా లెక్కలకు సంబంధించి 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఏకసభ్య కమిషన్‌కు అవసరమైన సమాచారాన్ని అన్ని విభాగాల నుంచి అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎస్‌ను ఆదేశించారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు, కులాల రీగ్రూపింగ్‌కు సంబంధించి ఇప్పటికే మంత్రివర్గ ఉప సంఘానికి అందిన వినతులపైనా సమావేశంలో విశ్లేషించారు. వాటన్నింటిని ఏకసభ్య కమిషన్‌కు అందజేయాలని నిర్ణయించారు. ఏకసభ్య కమిషన్ క్షేత్ర స్థాయి నుంచి విజ్ఞప్తులు, ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఉమ్మడి పది జిల్లాల్లో ఒక్కో రోజు పర్యటించేందుకు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు

## ఇచ్చిన హామీల అమలుకు పైసల్లేవంట
### కానీ మూసీ ప్రక్షాళనకు రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. రేవంత్‌పై కేటీఆర్ ఫైర్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పొగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేదు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన మాజీ మంత్రి మల్లన్న... ఎందుకంటే...?




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9: రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో బుధవారం రేవంత్‌ని కలుసుకున్నారు. తన మనమరాలి వెడ్డింగ్ కార్డుని ముఖ్యమంత్రికి మల్లారెడ్డి అందజేశారు. వివాహ వేడుకకు హాజరుకావాలని ఆహ్వానించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో మల్లారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలవడం ఆసక్తికరంగా మారింది. గతంలో రేవంత్ రెడ్డి, మల్లారెడ్డి మధ్య మాటల తూటాలు పేలాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో రేవంత్ రెడ్డితో ఢీ అంటే ఢీ అన్నారు మల్లారెడ్డి. రేవంత్ రెడ్డి రాష్ట్ర సీఎం అయ్యాక మల్లా రెడ్డి తన వాయిస్ తగ్గించారు. మల్లా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు కూడా గతంలో ప్రచారం జరిగింది. అయితే బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని మల్లారెడ్డి చాలాసార్లు వివరణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన రేవంత్‌ను కలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. తన మనమరాలి పెళ్లి ఉందని, పత్రిక ఇచ్చేందుకు వచ్చానని మల్లారెడ్డి తెలిపారు. దీని వెనుక ఇతర రాజకీయ కారణాలు ఏమీ లేవని చెప్పారు.



## సూర్యనారాయణుడిగా శ్రీవారు..
### సూర్యప్రభ వాహనంపై విహారం ..!

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 9: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజైన బుధవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో పయనిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం.

## మూసీ నిర్వాసితులకు భట్టి గుడ్ న్యూస్
### పట్టాలు లేక పోయినా నష్టపరిహారం



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9:మూసీ నిర్వాసితులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుడ్ న్యూస్ తెలిపారు. బుధవారం మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ నిర్వాసితుల పునరావాసంపై భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్వాసితులకు పట్టాలు లేకపోయినా వారికి అన్నిరకాల నష్ట పరిహారం అందిస్తామని ప్రకటించారు. మూసీ నిర్వాసితులను దూర ప్రాంతాలకు పంపకుండా, దగ్గర్లోనే ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు కట్టి ఇస్తామని హామీ ఇచ్చారు. ఎలాంటి అనుమానాలు ఉన్నా.. రెవెన్యూ అధికారులను గాని, కలెక్టర్లను గాని కలిసి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వారి ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురాల్సిందిగా కోరారు. ఆస్తిగా కాపాడుకోవాల్సిన మూసీని డ్రైనేజీగా మార్చి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నేడు పౌరసరఫరాల భవన్ లో ఖరీఫ్ ధాన్యం సేకరణ, పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు లతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## హైడ్రా కమిషనర్ ప్రత్యేక సమావేశం..విపత్తు నిర్వహణపై చర్చ



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9: హైదరాబాద్ లో చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను కబ్జా కోరల నుండి కాపాడటానికి ప్రత్యేక 'హైడ్రా' కమిషన్ ఏర్పాటు చేయబడిన విషయం తెలిసిందే. అయితే హైడ్రాకు కమిషన్ విపత్తు నిర్వహణ సంస్థలోని ఒక భాగంగా ముందు ఏర్పాటు చేశారు. అటు తర్వాత కమిషన్ చట్టబద్ధతపై కోర్టులో పలు కేసులు నమోదవగా.. ప్రభుత్వం హైడ్రా కోసమే ప్రత్యేక చట్టాన్ని తయారు చేయగా, గవర్నర్ కూడా ఆ బిల్లుకు ఆమోదముద్ర వేశారు. అయితే కేవలం చెరువుల, ప్రభుత్వ భూముల ఆక్రమణలను మాత్రమే కాకుండా.. నగరంలో విపత్తు నిర్వహణ విధులు కూడా హైడ్రా నిర్వహిస్తోంది. బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్, తన బృందంతో బెంగుళూర్ విపత్తు నిర్వహణ అధికారులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఆ నగరంలో వరదల నిర్వహణపై చేపడుతున్న చర్యల గురించి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కాగా బెంగుళూర్ నగరంలో అనుసరిస్తున్న ప్రత్యేక విధానాల గురించి కర్ణాటక విపత్తు నిర్వహణ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే హైదరాబాద్ లో 'హైడ్రా' పనిచేస్తున్న విధానాల గురించి అక్కడి అధికారులకు కమిషనర్ రంగనాథ్ తెలియజేశారు.

### బీఆర్ఎస్ పార్టీ పేరు మారనుందా..
## కేటీఆర్ మాటలకు అసలు అర్థమేంది...?




**ఇంతకీ బీఆర్ఎస్ జాతీయ పార్టీనా, ప్రాంతీయా పార్టీనా.?**

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9:తెలంగాణ సాధించి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన పార్టీ పేరు మార్చగానే ఓటమిపాలైందనే టాక్ రాష్ట్రమంతా వినిపించింది. తెలంగాణ రాష్ట్ర సమితి నుంచి భారత రాష్ట్ర సమితి వరకు పార్టీ ప్రయాణం గమనిస్తే అదే అర్థమవుతుంది. పేరు మార్చిన తర్వాతే డౌన్ ఫాల్ మొదలైందని కార్యకర్తలు అందరూ చర్చించుకున్నారు. అదే విషయాన్ని బయటకి ఒప్పుకోకపోయినా అధిష్టానం కూడా దాదాపుగా ఏకీభవించింది. తాజాగా కేటీఆర్ చేసిన కామెంట్స్ మళ్లీ పార్టీ పేరును టిఆర్ఎస్‌గా మారుస్తారన్న చర్చకు దారితీసింది. ఇటీవల వచ్చిన రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను ఉద్దేశించి 2029లో ప్రాంతీయ పార్టీలదే దేశవ్యాప్త హవా అంటూ ఆయన కామెంట్ చేశారు. అయితే ఇప్పటికే పేరు మార్చుకొని జాతీయ పార్టీగా ఉన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ ప్రాంతీయ పార్టీలది హవా అంటూ వ్యాఖ్యానించడం పైన కార్యకర్తలు కూడా కన్ఫ్యూజ్ అయ్యారు. మరోవైపు కార్యకర్తల్లో కచ్చితంగా పేరు మార్పు జరుగుతుందంటూ కొద్ది రోజులుగా చర్చ జరుగుతోంది. నిజానికి టెక్నికల్ గా చూస్తే పేరు మార్పు సాధ్యం కాదు. ఇదే విషయాన్ని గతంలో టీవీ9 స్టూడియోలో సుదీర్ఘ ఇంటర్వ్యూ ఇచ్చిన కేసీఆర్ కూడా చెప్పారు. ఒకసారి రాజకీయ పార్టీ పార్టీ పేరు మారాక ఆరు సంవత్సరాలు లాకింగ్ పీరియడ్ ఉంటుంది. ఈ ఆరేళ్లలో మళ్లీ పేరు మార్చడానికి వీలు లేదు. ఇది ఎన్నికల కమిషన్ నిబంధన. ఒకవేళ ఆరేళ్ల తర్వాత పేరు మార్చుదామనుకున్న తెలంగాణ రాష్ట్ర సమితి అప్పటికి వేరే వ్యక్తులు రిజిస్టర్ చేసుకుంటే మళ్ళీ ఆ పేరు దక్కడం కష్టమే. సో మంచైనా చెడైనా భారత రాష్ట్ర సమితి పేరుతోనే రాజకీయాలు నిర్వహించాలి. కాకపోతే గతంలోలా ఇతర రాష్ట్రాల్లో పాగా వేస్తాం%% జాతీయ స్థాయిలో చక్రం తిప్పుతామంటూ భావించిన బిఆర్ఎస్ అధిష్టానం ఇక పూర్తిస్థాయిలో తెలంగాణలోనే దృష్టి పెట్టాల్సిన పరిస్థితి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏంటంటే పార్టీ పేరు మారినా.. ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రాంతీయ పార్టీగానే పరిమితమైంది. మొన్నటి ఎన్నికల్లో గెలిచి ఉంటే పక్కన ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిస్సా రాజకీయాల్లో బీఆర్ఎస్ తన అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశం ఉండేది.

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాలి NEWS
Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## రాష్ట్రంలో మూడురోజులు ఉరుములతో కూడిన వానలు.. హెచ్చరించిన ఐఎండీ



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9:తెలంగాణలో రాగల మూడురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలుపడుతాయని చెప్పింది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, సిద్దిపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురిసేందుకు అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. అలాగే, శుక్రవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని హెచ్చరించింది.





## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 9: ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అంబర్ పేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బుధవారం అంబర్ పేట ఎస్ఆర్ జీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 102 మంది కల్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు రూ.1కోటి 2 లక్షల విలువగల చెక్కులను అంబర్ పేట తహసీల్దార్ మీరాబాయితో పాటు పలువురు కార్పొరేటర్ల తో కలసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అందజేశారు.



దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గోల్నాకలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపంలో బుధవారం పూజలు చేస్తోన్న లోకల్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్.
ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 9

## నేడు ఏపీ కేబినెట్ సమావేశం...వివిధ కీలక ప్రతిపాదనలపై చర్చ



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, అక్టోబర్ 9: ఈ రోజు ఉదయం ఏపీ కేబినెట్ సమావేశం జరుగనుంది. సచివాలయంలో ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో వివిధ కీలక ప్రతిపాదనలపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించనుంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీ షెడ్యూల్ కు సంబంధించి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు ప్రతిపాదనపై కెబినెట్ లో చర్చించే అవకాశం ఉంది. మరోవైపు.. చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. అలాగే.. 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనపై కేబినేట్ చర్చించనుంది.

## శ్రీ సరస్వతీదేవీగా జైస్వాల్ గార్డెన్ మైసమ్మ



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 9: దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా బుధవారం అంబర్ పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ శ్రీశ్రీశ్రీ మైసమ్మ అమ్మవారు శ్రీ సరస్వతి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రుల వేడుకల్లో హెూమం, కుంకుమ అర్చన తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎన్.రమేశ్ గౌడ్, జి. ప్రసన్న ఆంజనేయులు, సి.యాదవ రెడ్డి, పి వెంకటేష్ గౌడ్, కె.దిలీప్ గౌడ్, పి శ్రీహరి చారి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఏ రామాగౌడ్, బి.మధుసూదన చారి, కె.శ్రీహరి తదితరులు ఉన్నారు.

## ఈనెల 21 నుంచి 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షలు


### హాల్‌టికెట్లు ఎప్పటినుంచంటే?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9:తెలంగాణలో 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. దీనిప్రకారం అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జులై 7న విడుదల చేశారు. ఇందులో 31,382 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరికి అక్టోబరు 21 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు.

## మా ఇంట్లో ఎక్కడ చూసిన డబ్బు కట్టలే..

### భార్య అవినీతిపై హెూం టూర్ చేసిన భర్త !





ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9:భార్య అక్రమాలను భర్త వెలుగులోకి తీసుకొచ్చాడు. అవినీతి పాల్పుడుతున్న భార్య కోట్లు దోచుకుంటుందని తెలియజేస్తూ ఓ హెూంటూర్ వీడియో చేశాడాయన. తమ ఇంట్లో ఎక్కడ చూసినా డబ్బుల కట్టలే ఉన్నాయంటూ చెప్పుకొచ్చారు. తన ఇంట్లోనే కాకుండా ఆమె సోదరులకు కూడా లక్షలు ఇస్తోందని ఖాతాల్లో జమ చేస్తోందని వీడియోలో ఆరోపించారు. మణికొండ మున్సిపల్ డీఈఈగా పని చేస్తున్న దివ్య జ్యోతి అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు భర్త. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కోట్లు కూడబెడుతోందని చెప్పుకొచ్చారు. దివ్యజ్యోతి అవినీతిపై ఆయన ఏకంగా హెూం టూర్ లాంటి వీడియో చేశారు. ఇంట్లోని ప్రతి మూలను చూపిస్తూ ఎక్కడెక్కడ డబ్బు కట్టలు ఉన్నాయో చెప్పుకొచ్చారు. దివ్యజ్యోతి ప్రతి రోజూ ఇంటికి భారీగా లంచం డబ్బు తెస్తుందని ఆధారాలతో వెలుగులోకి తీసుకొచ్చాడు భర్త. కమీషన్ల రూపంలో భారీగా అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ముందుగా ఓ కవర్‌లో ఉన్న డబ్బులతో మొదలు పెట్టారు. అందులో ఉన్న డబ్బులు వీడియోలో చూపించారు. తర్వాత దేవుడి గదికి వెళ్లారు. దేవుడి పూజ చేసుకునే పీఠ వెనకాల దాచిన డబ్బు కట్టలు బయటకు తీసి చూపించారు. ఇలా ఏ మూలన చూసిన డబ్బులు దొరుకుతాయన్నారు. ఆమె భారీగా ఇంటికి డబ్బులు తీసుకురావడమే కాకుండా తన అన్నదమ్ములకు కూడా డబ్బులను ఇస్తోందని చెప్పుకొచ్చారు. అందులో ఒక వ్యక్తి పేరు శరత్ అని వివరించారు. తర్వాత వీడియోను కిటికీ పక్కనే ఉన్న ర్యాక్‌పై చూపించారు. అక్కడ ఓ కవర్‌లో ఉన్న డబ్బులు చూపించారు. తర్వాత ర్యాక్ సెల్ఫ్‌లు తీసి అందులో ఉన్న డబ్బులు చూపించారు. డబ్బులు లేకపోతే గౌరవం ఉండదని ఆమె తరచూ అంటోందన్నారు దివ్యజ్యోతి భర్త. ఆ డబ్బు ఉంటే ఏదైనా సాధ్యమేనంటూ మాట్లాడుతుందన్నారు. డబ్బు కారణంగానే ఎవరి మాటా వినకుండా ఇష్టం వచ్చినట్టు చేస్తోందని తెలిపారు. పద్దతి మార్చుకోవాలని వారించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బంధువుల వద్ద తన సంగతి చెబుతానంటూ వార్నింగ్ ఇచ్చిందని అందుతే దివ్యజ్యోతి సంగతి తేల్చాలనే ఈ వీడియో చేస్తున్నట్టు చెప్పారు. ఈ వీడియోతో ఆమె అవినీతి బాగోతాన్ని బయటపెట్టానంటున్నారు.

## రోడ్లపై చెత్త వేస్తే సైరన్ మోగుతుంది!..

### హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా కొత్త టెక్నాలజీ అమలు!




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 9: హైదరాబాద్‌లో ఎక్కడి పడితే అక్కడ చెత్త వేసే సంస్కృతిని శాశ్వతంగా పరిష్కారించే దిశగా జీహెచ్ఎంసీ చర్యలు తీసుకుంటోంది. ఇప్పడికే ప్రతి ఇంటికి ఒక నెంబర్ ఇచ్చి ఆ నెంబర్ ప్రకారం చెత్త సేకరణ జరుగుతోందో లేదో అన్న ట్రాకింగ్ చేయనుంది. దీంతోపాటు కాలనీల్లో ఎక్కడైనా అనవసరంగా చెత్త వేస్తే మాత్రం సైరన్ మోగేలా కొత్త విధానం తీసుకురానున్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ఆయా వెల్ఫేర్ కమిటీలతో మాట్లాడుతున్నారు. అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు అయిన తర్వాత దాన్ని కొత్త టెక్నాలజీకి అనుసంధానిస్తారు. లిట్టర్ కంట్రోల్ కాషన్ కెమెరాలు , ఆ పక్కనే మైక్ ఏర్పాటు చేయనున్నారు. దాని వల్ల ఎక్కడైనా అనుమతి లేని ప్రాంతాల్లో చెత్త వేస్తే సైరన్ మోగనుంది. ప్రస్తుతం ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఈ కొత్త టెక్నాలజీ అమలు చేస్తున్నారు. దశల వారీగా అన్ని ప్రాంతాల్లో అమలు పరిచేలా చర్యలు తీసుకుంటామంటున్నారు అధికారులు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అధికారులు గుర్తు చేస్తున్నారు. దాన్ని మర్చిపోయి కొందరు ఎక్కడ పడితే అక్కడ చెత్త పడేస్తున్నారని ఇలాంటి వారికి చెక్ పెట్టి నగరాన్ని గార్బేజ్ నుంచి శాశ్వత పరిష్కారించేలా టెక్నాలజీ పని చేస్తుందంటున్నారు అధికారులు. ఈ వివరాలను జీహెచ్ఎంసీ తన సోషల్ మీడియా అకౌంట్‌లో పంచుకుంచింది. గతంలో హైదరాబాద్‌లో చాలా ప్రాంతాల్లో చెత్త డబ్బాలు ఉండేవి. అయితే ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరిస్తున్నప్పుడు వాటితో పనేంటి అని వాటిని అధికారులు తొలగించారు. వాటినితొలగించినప్పటికీ చాలా మంది ఆ ప్రాంతంలో చెత్త పడేస్తుంటారు. ఎక్కడ వేయాలో తెలియదని గతంలో ఇక్కడ చెత్త డబ్బా ఉండేదని దాన్ని అధికారులు తీసేశారని చెబుతుంటారు. దీని వల్ల కొన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకుపోతోంది. అందుకే దీని పరిష్కారానికి అధికారులు సాంకేతికతను నమ్ముకున్నారు. ప్రస్తుతానికి ఒకట్రెండు ప్రాంతాల్లో అమలు అవుతున్న ఈ వ్యవస్థ విజయవంతంగా అమలు అయితే నగరమంతా ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

### రైతులకు గుడ్ న్యూస్..

## వారంలోపు మిగిలిన వారందరికీ రుణమాఫీ!



ఇయ్యాల్టి న్యూస్, నల్గొండ, అక్టోబర్ 9:రాష్ట్రంలో రుణమాఫీ కాని రైతులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గుడ్‌న్యూస్ చెప్పారు. వారంలోపు మిగిలిన వారందరికీ రైతు రుణమాఫీ పూర్తి అవుతుందని వెల్లడించారు. నల్గొండ జిల్లా నల్గొండ మండలం అర్జాలబావి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు తరువాత 3 రోజుల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. సన్నాలను ప్రోత్సహించడానికే 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పక్క రాష్ట్రం నుండి జిల్లాలోకి ధాన్యం రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉచిత విద్యుత్‌కు మొదట సోనియా గాంధీ ఒప్పుకోలేదని.. వైయస్సార్ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అమలు చేసి%ొ% ఆ తర్వాత ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ విధానంగా వ ా ేం ం ద ం క ం దోహదపడ్డారని మంత్రి కోమటి రెడ్డి గుర్తు చేశారు. తన ఉసురు, ప్రజల ఉసురు తగిలి బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని మంత్రి పేర్కొన్నారు.

## బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకం: మంత్రి కిషన్ రెడ్డి



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 9: దేశంలో ఎక్కడా బతుకమ్మ పండుగ ఉండదని.. బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం అంబర్ పేట మున్సిపల్ మైదానంలో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మహా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి దేవి నవరాత్రులు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రకరకాల పూలతో బతుకమ్మ ను అలంకరించుకొని అమ్మవారిని కొలిచే సంప్రదాయం బతుకమ్మ పండుగని అన్నారు. తెలంగాణలో బతుకమ్మ, దసరా పండుగ మంచి వాతారణంలో జరుపుకుంటామన్నారు. గతంలో నిజాంకు వ్యతిరేకంగా పాటలు పాడుతూ బతుకమ్మ జరుపుకునేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధాని మోదీ తరపున రాష్ట్ర ప్రజలకు నవరాత్రి, బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మవారి ఆశీసులు, దీవెనలు రాష్ట్రప్రజలందరి మీద ఉండాలని కోరుకుంటున్నాని అన్నారు.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 10 అక్టోబరు 2024




# చివరి గంటలో... నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, అక్టోబర్ 9:దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ, ఐటీసీ, నెస్లే తదితర షేర్లు సూచీలను కిందకు లాగాయి. బుధవారవ ఉదయం నుంచి లాభాల్లో కొనసాగిన సూచీలు చివరి గంటలో నష్టాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ 167 పాయింట్లు క్షీణించి 81,467, నిఫ్టీ 31 పాయింట్లు పడిపోయి 24,981 వద్ద స్థిరపడింది.బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో 2,706 షేర్లు లాభాల్లో, 1,246 షేర్లు నష్టాల్లో ముగియగా, 97 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ మంగళవారం రూ.462 లక్షల కోట్లుగా ఉండగా, బుధవారం రూ.459 లక్షల కోట్లకు పడిపోయింది.




# అందాన్ని పొగిడిన ట్యాక్సీ డ్రైవర్..

## భర్త, పిల్లలను వదిలేసి లండన్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన తిక్కలక్క..!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 9: గుర్తు తెలియని వ్యక్తి తన అందాన్ని పొగడగానే ఓ వివాహిత మనసు గతితప్పింది. నీ నవ్వు ముత్యాల వర్షం కురిపిస్తుందని మెసేజ్ చేయగానే తన 17 యేళ్ల వివాహ బందాన్ని కూడా కాలదన్నింది. లండన్‌లో లక్షల్లో సంపాదించే భర్త, రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలు, విలాసవంతమైన జీవితాన్ని వదిలి.. ఓ ట్యాక్సీ డ్రైవర్ మాయమాటలు నమ్మి భర్త, పిల్లలను వదిలేసి హైదరాబాద్‌కు వచ్చింది. భర్త ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని, తిరిగి భర్త వద్దకు పంపించేందుకు విమానం ఎక్కించారు. ఈ విచిత్ర ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఆర్‌జీఐఏ సీఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ అల్వాల్‌కు చెందిన ఓ జంటది 17 ఏళ్ల వివాహ బంధం. వీరికి 13 ఏళ్ల కుమారుడు, 12 ఏళ్ల కుమార్తె సంతానం. కొన్నాళ్ల క్రితం భర్తకు లండన్‌లో జాబ్ రావడంతో అతడు అక్కడికి వెళ్లాడు. ఈ ఏడాది ప్రారంభంలో మహిళ తల్లి అనారోగ్యంతో మరణించడంతో ఆమె అస్తికలను కలిపేందుకు వెళ్తూ ఓ ట్యాక్సీని బుక్ చేసుకొని వెళ్లి వచ్చింది. అనంతరం సదరు ట్యాక్సీ డ్రైవర్ శివకు గూగుల్ పే ద్వారా బిల్లు చెల్లించింది. ఇక అప్పటి నుంచి ఆమెపై కన్నేసిన సదరు డ్రైవర్ శివ.. ఆమె ఫోన్‌కు నిత్యం మెసేజ్‌లు పెట్టడం ప్రారంభించాడు. మొదట్లో పెద్దగా పట్టించుకోకపోయినా.. ఆ తర్వాత ఆతని పొగడ్తలకు మహిళ లొంగిపోయింది. దీంతో అతడితో ఫోన్‌లో మాట్లాడటం ప్రారంభించింది. ఆమె ప్రవర్తనపై అనుమానం వచ్చిన అత్తింటి వారు ఆమె భర్తకు సమాచారం అందించారు. ఈ క్రమంలో గత నెల 16న ఆమెను, పిల్లలను కూడా లండన్‌కు రప్పించాడు. అయితే అక్కడికి వెళ్లినా మహిళ తన తీరు మార్చుకోలేదు. ట్యాక్సీ డ్రైవర్ శివతో చాటింగ్ కొనసాగించింది.ఈ క్రమంలో గత నెల 29న భర్త తల్లి చనిపోవడంతో అతను హైదరాబాద్ వచ్చాడు. ఆ మరుసటి రోజే వివాహిత తన ఇద్దరు పిల్లలను లండన్‌లోని ఓ పార్కుకు తీసుకొచ్చి అక్కడే వదిలేసి.. ఎవరికీ చెప్పకుండా ట్యాక్సీ డ్రైవర్‌ను బర్త్‌డే వేడుకల కోసం ఆగమేఘాల మీద హైదరాబాద్ చేరుకుంది. తల్లి ఎటో వెళ్లిపోయిందని పిల్లలు ఫోన్ చేసి చెప్పడంతో భర్త వెంటనే భార్యకు ఫోన్ చేశాడు. ఫోన్ స్విచాఫ్ వచ్చింది. దీంతో అతను లండన్ వెళ్లి ఆరా తీయగా.. భార్య హైదరాబాద్ వెళ్లినట్లు తేలింది. తుదకు ఆమెకు కాల్ కలవడంతో తనను ఎవరో కిడ్నాప్ చేసి శంషాబాద్ మధురానగర్ నుంచి బాలాపూర్ వైపు తీసుకెళ్తున్నట్లు భర్తకు చెప్పింది. వెంటనే భర్త ఆర్‌జీఐఏ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు బృందాలుగా ఏర్పడి మహిళ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మహిళ మొబైల్ లొకేషన్ ఆధారంగా ఆమె గోవాలో ఉన్నట్లు తేలింది. దీంతో పోలీసులు ఆమెకు ఫోన్ చేయగా తన లైవ్ లొకేషన్‌ను పోలీసులకు పంపింది. అక్కడి నుంచి బస్సులో హైదరాబాద్ వస్తున్నట్లు తెలిపింది. ఆమె కదలికలను ఎప్పటికప్పుడు ట్రాక్ చేసిన పోలీసులు సోమవారం ఉదయం ఆరాంఘర్ వద్ద ట్యాక్సీ డ్రైవర్ శివ, వివాహితను అదుపులోకి తీసుకుని ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తన భార్యను తిరిగి లండన్ పంపాలని భర్త ఆర్‌జీఐఏ పోలీసులను కోరడంతో.. వారు సోమవారం సాయంత్రం లండన్ విమానం ఎక్కించారు. మరోవైపు ట్యాక్సీ డ్రైవర్ శివపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### హర్యానాలో అనూహ్య

# ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నాం : రాహుల్ గాంధీ



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 9: హర్యానా, జమ్ము కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. జమ్ము కశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్ %-% కాంగ్రెస్ కూటమి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇక హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. ఇక్కడ హస్తం పార్టీ ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో హర్యానా ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. హర్యానాలో అనూహ్య ఫలితాలపై విశ్లేషణ చేస్తున్నట్లు చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియపై తమకు అందిన ఫిర్యాదుల గురించి ఎన్నికల కమిషన్‌కు తెలియజేస్తామన్నారు. 'హర్యానాలో అనూహ్య ఫలితాలపై మేం విశ్లేషణ చేస్తున్నాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటి గురించి ఎన్నికల సంఘానికి తెలియజేస్తాం. హర్యానాలో పార్టీ గెలుపుకోసం తీవ్రంగా శ్రమించిన కార్యకర్తలు, నేతలు.. ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థిక న్యాయం కోసం కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుంది' అని రాహుల్ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు.



### భయం గుప్పిట్లో ఫ్లోరిడా..

# మరోమారు హరికేన్ హెచ్చరికలు జారీ

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 9:అమెరికాలో మిల్టన్ హరికేన్ కారణంగా విధ్వంసం సంభవించే అవకాశం ఉంది. తుఫాను మంగళవారం ఫ్లోరిడాలోని టంపా బే తీరం వైపు దూసుకుపోతోంది. తుఫాను దృష్ట్యా, ఫ్లోరిడాలోని పరిపాలన తీర ప్రాంతాలను ఖాళీ చేయమని ప్రజలను ప్రభుత్వం ఆదేశించింది. 10 లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. హెలెన్ హరికేన్ విధ్వంసం సృష్టించిన రెండు వారాల తర్వాత భారీ తుఫాను వచ్చింది. హరికేన్ మిల్టన్ బుధవారం తీరాన్ని తాకవచ్చు. ఇది ఫ్లోరిడాలో జనసాంద్రత కలిగిన పశ్చిమ తీరానికి ముప్పును కలిగిస్తుంది. పశ్చిమ-మధ్య ఫ్లోరిడాను తాకిన అత్యంత విధ్వంసకర హరికేన్‌లలో మిల్టన్ ఒకటి అని యుఎస్ నేషనల్ హరికేన్ సెంటర్ తెలిపింది. టంపా బేకు ఉత్తర, దక్షిణ తీరప్రాంతం వెంబడి 10 నుండి 15 అడుగుల ఎత్తులో అలలు ఎగసిపడే అవకాశం ఉంది.

# కాంగ్రెస్‌కి అతివిశ్వాసం మితిమీరింది..


## ఢిల్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ : ఆప్



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 9: హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ ఇచ్చాయి. హస్తం పార్టీ అంచనాలను తలకిందలు చేస్తూ.. బీజేపీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. ఈ అనూహ్య ఫలితాలతో ఆ పార్టీలో అంతర్మథనం మొదలైంది. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ వైఖరిపై మిత్రపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తన భాగస్వామ్య పక్షాలను హస్తం పార్టీ పట్టించుకోలేదని మండిపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి అతివిశ్వాసం మితిమీరిందని విమర్శిస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రియాంకా కక్కర్ మాట్లాడుతూ.. తన భాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని మండిపడ్డారు. వారికి అతివిశ్వాసం మితిమీరిపోయిందని, ఆ కారణంగానే ఓటమి చవిచూడాల్సి వచ్చిందన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఎక్కువ సీట్లు ఇచ్చినప్పటికీ హర్యానాలో ఆప్, సమాజ్ వాదీ పార్టీకి కాంగ్రెస్ తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలిపారు. అతివిశ్వాసంతో ఉన్న కాంగ్రెస్, అహంకార బీజేపీపై పోటీ చేసే సామర్థ్యం తమ పార్టీకి ఉందని ప్రియాంకా కక్కర్ అన్నారు.

# "దళితుల్లో అసత్యాలని వ్యాప్తి చేస్తోంది"

## కాంగ్రెస్‌పై పీఎం మోదీ ఫైర్..



ఇయ్యాల్టి న్యూస్, మహారాష్ట్ర, అక్టోబర్ 9: హర్యానాలో బీజేపీ సంచలన విజయం సాధించింది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను కైవసం చేసుకుంది. వరసగా మూడోసారి అధికారం చేపట్టబోతోంది. జమ్మూ కాశ్మీర్‌లో అధికారం చేపట్టలేకపోయినప్పటికీ 90 స్థానాల్లో 29 స్థానాలను సాధించింది. ఇక రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ చావుదెబ్బతింది. రాహుల్ గాంధీ ప్రచారం, అగ్నివీర్ అంశం, నిరుద్యోగం, వినేష్ ఫోగట్ చేరిక, రైతు ఉద్యమాలు ఇలా ఏదీ కూడా బీజేపీ గెలుపుని ఆపలేకపోయాయి. 37 సీట్లలోనే కాంగ్రెస్ గెలిచింది. జమ్మూ కాశ్మీర్‌లో మరింత దారుణం 6 సీట్లను గెలిచింది. ఇదిలా ఉంటే, హర్యానా ఎన్నికల తర్వాత ప్రధాని నరేంద్రమోడీ రాహుల్ గాంధీ, కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిని మోడీ.. హర్యానా ప్రజలు కాంగ్రెస్ దాని అర్బన్ నక్సల్ మిత్రపక్షాల విద్వేషపూరిత కుట్రల్ని అడ్డుకున్నారని చెప్పారు. "నిన్న, హర్యానా మరియు జమ్మూ కాశ్మీర్ ఎన్నికల ఫలితాలు ప్రకటించబడ్డాయి%ా% రెండు పర్యాయాలు పూర్తి చేసిన తర్వాత, హర్యానాలో మూడవసారి ఎన్నికవ్వడం చారిత్రాత్మకం. మొత్తం కాంగ్రెస్ ఎకో సిస్టమ్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. వారు దళితుల్లో అసత్యాలు వ్యాప్తి చేయడానికి ప్రయత్నించారు. దళితుల నుంచి కాంగ్రెస్ రిజర్వేషన్‌లను లాక్కొని తమ ఓటు బ్యాంకుకు పంచుతుందని దళితులు గ్రహించారు" అని మోడీ అన్నారు.

# ఓరీ దేవుడా..నీ వంట పాడుగాను..!.. ఫ్రూట్స్‌తో మోమోస్ తయారీ..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 9:సోషల్ మీడియాలో ఎప్పుడు ఏది వైరల్ అవుతుందో చెప్పడం కష్టం. ముఖ్యంగా ఆహారం పేరుతో వింత ప్రయోగాలు తరచుగా ప్రజలను ఆశ్చర్యపరుస్తాయి. ఇటీవల 'ఫ్రూట్ మోమోస్'కి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అయ్యింది. అందులో ఒక విక్రేత పనీర్ మోమోస్‌ను పండ్లు, చీజ్‌తో కలిపి ఒక వింత వంటకాన్ని తయారు చేశాడు. సోషల్ మీడియా యూజర్లు ఈ వీడియో చూసి ఆశ్చర్యపోయారు. వీడియోపై తమదైన స్టైల్లో ఘాటుగా స్పందించారు. ఢిల్లీ వీధుల్లోని ఏ మూలనా చూసినా మోమోస్ భోజన ప్రియుల్ని నోరూరిస్తుంటాయి. ఇప్పుడు మోమోస్ లవర్స్ కోసం తాజాగా ఓ విచిత్రమైన వెరైటీ పుట్టుకొచ్చింది.ఇది 'ఫ్రూట్ మోమోస్'. ఈ కొత్త వంటకం ధర రూ.170 కాగా, సోషల్ మీడియాలో ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ వీడియోను షేర్ చేశారు. ఆ వెంటనే ఇంటర్నెట్‌లో వీడియో విపరీతంగా వైరల్ అవుతోంది. స్ట్రీట్‌ఫుడ్ వ్యాపారి ఈ వింత వంటకం తయారు చేశాడు. దీనికోసం అతను ఒక ప్లేట్ నిండా పండ్లు తీసుకున్నాడు. ఇప్పుడు స్టౌవ్‌పై ప్యాన్ పెట్టి అందులో ముందుగా బట్టర్ వేశాడు..ఆ తరువాత ముందుగా కట్ చేసి ఉంచుకున్న పండ్ల ముక్కలను వేశాడు. ఆపై పాలు, మీగడ, ఉప్పు, నల్ల మిరియాలు, నీళ్లు, మరోమారు పాలు పోశాడు. ఇతర కావాల్సిన మసాలాలు కూడా యాడ్ చేస్తూ కలుపుతున్నాడు. ఆ తరువాత వేయించిన పనీర్ మోమోస్ వేసి ఫైనల్‌గా మరోసారి కలిపేసి వడ్డిస్తున్నాడు. వేడి వేడిగా మిక్స్ ఫ్రూట్స్ మోమోస్ కస్టమర్లకు అందిస్తున్నాడు. పైగా అతడు దీనికి గురించి చెబుతూ..ఢిల్లీ మొత్తంలో ఇలాంటి మోమోలు కనిపించవని, జిమ్ ప్రియులకు ఇది ప్రత్యేకమని చెబుతున్నాడు.ఈ వీడియో వైరల్‌గా మారిన వెంటనే సోషల్‌మీడియాలో రెస్పాన్స్ వెల్లువెత్తింది. ఫ్రూట్ మోమోస్ ప్రత్యేకమైన వంటకం ఇంటర్నెట్‌లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ 'అద్భుతమైన' వంటకం రుచి ఎలా ఉంటుందనేది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.


# ప్రధాని మోదీని మర్యాదపూర్వకంగా కలిసిన హర్యానా సీఎం



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 9: హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో మూడోసారి గెలిచి కాంగ్రెస్‌ను బీజేపీ మట్టికరిపించింది. ఈ సందర్భంగా బుధవారం హర్యానా ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీని కలిశారు. రాష్ట్రంలో బీజేపీ థ్రిల్లింగ్ విక్టరీ సాధించడంతో పాటు ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిగ్ ఫిగర్ ను దాటడంతో.. తనను మరోసారి ముఖ్యమంత్రి పదవిలో కొనసాగించాలని సీఎం సైనీ కోరే అవకాశం ఉంది. అలాగే, రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుతో పాటు కొత్త మంత్రివర్గాన్ని ఖరారు చేయడంపై పార్టీ హైకమాండ్‌తో ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ సంప్రదింపులు జరిపే అవకాశం ఉంది. అలాగే, హర్యానాలో మరోసారి భారతీయ జనతా పార్టీ విజయానికి కృషి చేసిన ఓటర్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్ సింగ్ సైనీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వ విధానాలపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. హర్యానా ముఖ్యమంత్రితో మాట్లాడిన ప్రధాని రాష్ట్రంలో బీజేపీ విజయం సాధించినందుకు ఆయనను ప్రశంసించారు. హర్యానాలో భారతీయ జనతా పార్టీ సుపరిపాలన వల్లే అన్ని వర్గాలకు చెందిన ప్రజల ఓట్లు పార్టీకి వేశారని నరేంద్ర మోడీ చెప్పుకొచ్చారు.

### ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధాన్ని

# ఆపేందుకు ప్రయత్నిస్తున్న అమెరికా, అరబ్ దేశాలు



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 9:ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో యుద్ధ వాతావరణం నెలకొంది. ఎప్పుడైనా భారీ విధ్వంసం జరిగే అవకాశం ఉంది. అనేక రంగాల్లో యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్‌కు విరామం లేదు. అయితే అమెరికా, అరబ్ దేశాలు కాల్పుల విరమణకు సంబంధించి ఇరాన్‌తో చర్చలు ప్రారంభించాయి. ఇజ్రాయెల్ నివేదిక ప్రకారం, మధ్యప్రాచ్యంలోని అన్ని రంగాలలో ఏకకాలంలో జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి అమెరికా, అరబ్ దేశాలు ఇరాన్‌తో బ్యాక్‌డోర్ చర్చలు ప్రారంభించినట్లు తెలిసింది. ఈ బ్యాక్‌డోర్ సంభాషణలో ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రమేయం లేదని, అయితే దాని గురించి వారికి సమాచారం అందించామని చెబుతున్నారు. అయితే, ఈ ప్రయత్నాలు గాజా స్ట్రిప్‌పై ఎంత ప్రభావం చూపుతాయనేది ఇంకా స్పష్టంగా తెలియలేదు.

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

04

గురువారం 10 అక్టోబరు 2024


## చూసి ముర్వాలే

## వైరల్ అవుతున్న రామ్ చరణ్ గడ్డం లుక్.. ఆర్‌సీ16 కోసమేనా.?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 9: మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్, ఉప్పెన ఫేం బుచ్చిబాబు సన కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ఆర్‌సీ16 వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుంది. అయితే ఈ సినిమా కోసం రామ్ చరణ్ తెగ కష్టపడుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మూవీ కోసం బరువు పెరుగుతున్న చెర్రి తాజాగా గడ్డం కూడా పెంచుతున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించి తాజాగా రామ్ చరణ్ లుక్ ఒకటి బయటకు వచ్చింది. ఈ ఫొటోలో రామ్ చరణ్ గడ్డంతో మాస్ లుక్‌లో కనిపిస్తున్నాడు. దర్శకుడు వివి వినాయక్ రీసెంట్‌గా రామ్ చరణ్‌ను కలిశాడు. అప్పుడే ఈ లుక్ బయటకు వచ్చింది. ఉత్తరాంధ్రా బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై సతీష్ కిలారు నిర్మిస్తుండగా.. మైత్రి మూవీ మేకర్స్ సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. ఆస్కార్-విజేత ఏఆర్. రెహమాన్ ఈ సినిమాకు సంగీతం అందించనున్నారు.

### ఫ్యామిలీతో వెకేషన్‌కు సూపర్ స్టార్..

## మహేష్ వేసుకున్న బ్యాక్ ప్యాక్ ధర తెలిస్తే షాకే..





ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 9:సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం డైరెక్టర్ రాజమౌళి సినిమా కోసం సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది గుంటూరు కారం సినిమాతో సూపర్ హిట్ అందుకున్న ఈ హీరో.. ఇప్పుడు పూర్తిగా తన నెక్ట్స్ ప్రాజెక్ట్ పై ఫోకస్ పెట్టారు. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా మహేష్ న్యూలుక్ ఫోటోస్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. పెద్ద జుట్టు, గడ్డంతో హాలీవుడ్ హీరోలా కనిపిస్తున్నాడు. ఇదిలా ఉంటే చాలా కాలం తర్వాత తన ఫ్యామిలీతో కలిసి విదేశాలకు వెకేషన్ వెళ్లాడు మహేష్. ఇటీవలే భార్య నమ్రత, కూతురు సితార, కొడుకు గౌతమ్ తో కలిసి హైదరాబాద్ ఎయిర్ పోర్టులో కనిపించాడు. ఆ సమయంలో మహేష్ లుక్, ఫ్యాషన్ అందరి దృష్టిని ఆకర్షించింది. అంతేకాదు.. మహేష్ ధరించిన లూయిస్ విట్టన్ క్రిస్టోఫర్ ఎంఎం బ్యాక్ ప్యాక్ ధర ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది.ఐకానిక్ ఎల్ వీ మోనోగ్రామ్‌ను కలిగి ఉన్న సొగసైన నలుపు, నీలం రంగులో ఉన్న ఆ బ్యాక్ ధర అక్షరాల రూ. 3, 81, 841.50. అవును.. ఈ హై-ఎండ్ ఫ్యాషన్ యాక్సెసరీ నిజంగా మహేష్‌కు లగ్జరీ పట్ల ఉన్న ప్రేమను హైలైట్ చేస్తుంది. టాలీవుడ్‌లో ఫ్యాషన్ ఐకాన్‌గా మహేష్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడానికి కారణం కూడా అతడి స్టైలే. గతంలోన అనేక సార్లు లూయిస్ విట్టన్ బ్యాక్ ధరించాడు. సినిమా ఈవెంట్స్, పార్టీలలో మహేష్ ధరించే సింపుల్ టీషర్ట్స్ ధర తెలుసుకోవడానికి కూడా ఫ్యాన్స్ ట్రై చేస్తుంటారు. మహేష్ బాబు .. రాజమౌళితో తన రాబోయే చిత్రం ఎస్ఎస్ ఎంబీ 29 కోసం సిద్ధమవుతున్నాడు. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తి చూపిస్తున్నాడు. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమా కోసం అతని కొత్త లుక్ ఎగ్జైట్‌మెంట్‌ను సృష్టిస్తోంది. త్వరలోనే ఈ మూవీ గురించి అధికారిక ప్రకటనతోపాటు మరిన్ని వివరాలు కూడా ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

## గులాబీ చీరలో కావ్య థాపర్ మెరుపులు.. విశ్వం ప్రీ రిలీజ్ ఈవెంట్లో..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 9:విశ్వం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లో హీరోయిన్ కావ్య థాపర్ ఇలా గులాబీ రంగు చీరలో మెరిపించి అలరించింది.

## క్రేజీ న్యూస్.. ప్రభాస్ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ ఆన్ ది వే..!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 9:బాహుబలి ప్రాంఛైజీతో గ్లోబల్ స్టార్‌గా మారిన ప్రభాస్.. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసే పనిలో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ప్రభాస్ పేరు చెప్పేస్తారు. ఇంతకీ స్టార్ యాక్టర్ ఎప్పుడు పెండ్లి పీటలెక్కబోతున్నాడన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోతుంది. త్వరలోనే వెడ్డింగ్ అంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నా.. దీనిపై అధికారికంగా క్లారిటీ రావడం లేదు. అయితే తమ ఫేవరేట్ హీరో ఎప్పుడు ఓ ఇంటివాడు కాబోతున్నాడన్న దానిపై ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ఇటీవలే విజయవాడలోని ఐకానిక్ కనకదుర్గ ఆలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. పెండ్లిపై నెలకొన్న ట్విస్ట్‌కు ఫుల్ స్టాప్ పెట్టేసింది. అ బి. వ ా న ం ల ం ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రభాస్ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే ఉంటుందని చెప్పింది శ్యామలా దేవి. అయితే ఇంతకీ ఎవరా అమ్మాయనేది మాత్రం చెప్పలేదు. ప్రభాస్ ప్రస్తుతం కల్కి 2898 ఏడీ సీక్వెల్, సలార్ 2, రాజా సాబ్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇవే కాకుండా స్పిరిట్, కన్నప్ప, ఫౌజీ చిత్రాలు కూడా ప్రభాస్ ఖాతాలో ఉన్నాయి. మరి ప్రభాస్ నుంచి పెండ్లి ప్రకటన ఎప్పుడుంటుందనేది సర్వత్రా ఆసక్తిగా మారింది.

## రోజు రోజుకి నాజూకుగా... కీర్తి సురేష్ లేటెస్ట్ ఫోటోలు వైరల్ ?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 9: కీర్తి సురేశ్ తన లేటెస్ట్ ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది.త్రివేండ్రం రాయల్స్ లాంచ్ ఈవెంట్ లో పాల్గొన్న ఈ భామ ఫోటోలకు అదిరే ఫోజులిచ్చింది.



## సమంత రూట్‌లో అలియా.. ప్రమోషన్స్‌లో నయా ట్రెండ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 9:కొత్త సినిమాల అప్‌డేట్స్ లేకపోయినా... రిలీజ్‌కు రెడీ అవుతున్న ప్రాజెక్ట్స్‌ను మాత్రం పక్కా ప్లానింగ్‌తో ప్రమోట్ చేస్తున్నారు. ఈ విషయంలో నార్త్ స్టార్స్ హెల్ప్ తీసుకుంటున్నారు సమంత. ఈ ప్రమోషన్ ట్రెండ్ విషయంలో అలియా కూడా సమంతనే ఫాలో అవుతున్నారు. సినిమాలు చేయకపోయినా ఆడియన్స్‌తో మాత్రంలో టచ్‌లో ఉండేందుకు ట్రై చేస్తున్నారు సామ్.

## మాజీ మిస్ ఇండియా.. సింపుల్ గా చీరలో..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 9: మిస్ ఇండియా 2020 టైటిల్ గెలుచుకున్న తెలుగు అమ్మాయి మానస వారణాసి త్వరలో హీరోయిన్ గా దేవకీ నందన వాసుదేవ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్ లో ఇలా చీరలో కనిపించి అలరించింది.


PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.